క్లుప్తంగా

నూతన చర్చి నిర్మాణానికి శంకుస్థాపన



మొగల్తూరులో చర్చికి శంకుస్థాపన చేస్తున్న శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజు

మొగల్తూరు: మొగల్తూరు పంచాయతీ పరిధి కొండావారిపాలెంలో నూతన చర్చి నిర్మాణానికి సోమవారం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘస్తులంతా ఐక్యంగా చర్చి నిర్మాణం చేపట్టడం ఆనందదాయకంగా ఉందన్నారు. జిల్లా షినడ్ బిషప్ రెవ రైట్ బి.ఆనంద్ బాబు, వైస్ బిషప్ రెవరెండ్ జి.విల్సన్ బాబు, ఏఈఎల్‌సీ ఎక్స్ కౌన్సిల్ మెంబర్ బి.విల్సన్ బాబు కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పట్టా దేవరాజ్, మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, ప్యారిష్ టూ పాస్టర్ రెవ.టి కొండయ్య, కొండా శేఖర్, బొడ్డుపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరునికి రుద్రాభిషేకం



జుత్తిగ సోమేశ్వరస్వామికి రుద్రాభిషేకం

పెనుమంట్ర: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జుత్తిగలోని ఉమా వాసుకి రవిసోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, గుడిమెట్ల సాయి మురళీరెడ్డి, నల్లమిల్లి విజయ కుమార్ రెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు చిలుకూరి విశ్వనాథం, పట్నాల వెంకట సత్యనారాయణ, వెలగల వెంకటసోమిరెడ్డి, పొదలాపు వెంకట లక్ష్మి, నక్కా సత్యవతి, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన వీరభద్రుని ఉత్సవాలు

పెనుగొండ: మహాశివరాత్రి సందర్భంగా సిద్ధాంతంలోని వీరభద్రుని ఆలయం వద్ద నిర్వహించిన ఉత్సవాలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా సేవలందించిన బాలం ఏడుకొండలు, తోలేటి శివాజీని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించాలి

మొగల్తూరు: గ్రామంలో పర్యటించే సామాజిక తనిఖీ బృందానికి ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించాలని ఎంపీడీవో ఆర్‌సీ ఆనంద్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 21 నుంచి మార్చి 22 వరకూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులను తనిఖీ బృందం పరిశీలిస్తుందన్నారు. ఈనెల 21 నుంచి గ్రామాల్లో కోఆర్డినేషన్ బృందం తనిఖీ చేయనుందన్నారు. ఏతః పీఆర్ అశోక్, ఈవోఆర్డీ నవీన్ కిరణ్, ఏపీఎం శ్రీనివాస్ సామాజిక తనిఖీ బృందం సభ్యులు కె.భాస్కరరావు, పి.అనీల్, సంజీవ్ కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

నరసాపురం: పట్టణంలో వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సూచించారు. సోమవారం పట్టణంలోని 2వ వార్డులో కుళాయి చెరువు పక్కన 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.48 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రెయినేజీలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

పెనుగొండ: వసుధ ఫౌండేషన్, మణిపాల్ ఆసుపత్రి నిర్వహణలో పెనుగొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెనుగొండలో మంగళవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరం నిర్వహించనున్నట్లు పెనుగొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెనుగొండ బస్టాండ్ వద్ద టీటీడీ కల్యాణ మండపంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఈ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రసాదం తయారీకి వేలం

మొగల్తూరు: ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయంలో పూజలకు అవసరమైన పూలు, ప్రసాదం తయారీ హక్కుకు సంబంధించిన సోమవారం వేలం నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో లడ్డూ, పులిహోర తయారీ, ప్రసాదం కవర్లు, పూల దండలు సరఫరా చేసేందుకు వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో డి.రామకృష్ణంరాజు, ఆలయ పాలకవర్గ కమిటీ చైర్మన్ కొల్లాటి రామారావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు



జుత్తిగలో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం



జుత్తిగలో విలేజ్ హెల్త్ క్లినిక్ రోగులకు సేవలందిస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది

- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న జుత్తిగ
- ప్రభుత్వ పథకాల ప్రోత్సాహం, గ్రామస్తుల సహకారంతో సత్ఫలితాలు

పెనుమంట్ర: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పల్లెసీమల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేయడంతో అవి నేడు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా పేరొందిన పెనుమంట్ర మండలంలోని జుత్తిగ గ్రామ పంచాయతీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందుంది. వైఎస్సార్ సీపీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.లక్షల ఖర్చుతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తిచేయడమే కాకుండా అర్హతగల పేదలందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేసి, అమలు చేస్తున్నారు. దక్షిణకాశీ క్షేత్రంగా ఆంధ్ర రాష్ట్రంలో పేరున్న ఇక్కడి ఉమావాసుకి రవిసోమేశ్వరస్వామి దర్శనానికి భక్తులు దూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. వారికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా గ్రామంలో రోడ్ల అభివృద్ధితోపాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తున్నారు. స్థానిక దాతల సహకారంతో భక్తులకు నిత్యాన్నదానం చేస్తున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

జగనన్న ప్రభుత్వం వచ్చాక గ్రామంలో రూ. 25 లక్షలతో గ్రామ సచివాలయ భవనం అభివృద్ధి, రూ. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 17.50 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవన నిర్మాణం పూర్తిచేసి, ప్రారంభోత్సవాలు చేసారు. పొలాల్లో ఉన్న మావుళ్లమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిని రూ. 40 లక్షలతో అభివృద్ధి చేశారు. ఇందిరమ్మ కాలనీలో రూ. 30 లక్షలు, శ్మశాన వాటిక, పల్లిపేట, ప్రాంతాలకు రూ. 40 లక్షలు, శివాలయం వీధి రూ. 30 లక్షలతో, ఎస్సీ, బీసీ, ఓసీ ఏరియాల్లో రూ. 40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి, పూర్తిచేసి, ప్రారంభోత్సవాలు చేసారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు జీజీఎం నిధులు రూ. 20 లక్షలతో ఎస్సీ, బీసీ ఏరియాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి, కొన్ని పూర్తి చేయడమే కాకుండా, కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. నాడు-నేడులో భాగంగా ఫేజ్-1 రూ. 12.73 లక్షలు ఎలిమెంటరీ పాఠశాల భవన నిర్మాణాన్ని అభివృద్ధి చేసారు. ఫేజ్-2లో రూ. 99 లక్షలు మంజూరు చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. గృహ నిర్మాణ పథకం ద్వారా 146 మంది లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసి, ఇప్పటి వరకు 48 మంది ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, వారికి ప్రభుత్వ సాయం అందజేసారు. జలజీవన్ పథకం ద్వారా రూ. 6.64 లక్షలతో గ్రామంలో 145 ఉచిత ట్యాప్ కనెక్షన్లు ఇచ్చారు. బీసీ ఏరియా, ఇందిరమ్మ కాలనీలకు పైపులైన్లు విస్తరించి, రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్నారు. పంచాయతీ వద్దగల రక్షిత మంచినీటి పథకం ట్యాంకు అభివృద్ధి పనులకు రూ. 6 లక్షలు వెచ్చించి, పనులు పూర్తి చేసారు. రూ. 3 లక్షలతో బీసీ శ్మశాన వాటిక, మట్టి పూడిక పనులు, రూ.2 లక్షలతో పల్లిపేటలో పైపులైన్ విస్తరణ పనులు పూర్తి చేసారు. జగనన్న లేవుట్లలో రూ. 12 లక్షలతో ఓసీ, ఏరియాలో, ఎస్సీ ఏరియాలో రూ. 1.80 లక్షలతో పైపులైన్ విస్తరణ పనులు పూర్తి చేసి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. జగనన్న లేఅవుట్లలో రూ. 92.15 లక్షలతో పూడిక పనులు చేపట్టి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

గ్రామంలో ఈ నాలుగేళ్ల కాలంలో 1,042 మంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు మంజూరుచేసి, వారికి అనేక సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందజేస్తున్నారు. ఇప్పటి వరకు గ్రామంలో 247 మంది వృద్ధులు, 63 మంది వితంతువులు, 31 మంది వికలాంగులు, 22 మంది ఒంటరి మహిళలు, 49 మంది చేనేత దారులు, 5 మందికి అభయహస్తం, ముగ్గురికి మానసిక వికలాంగులకు ప్రతి నెలా పెన్షన్లు అందజేస్తున్నారు. ఇప్పటి వరకు గ్రామంలో జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన, అమ్మ ఒడి, పాస్టర్లు, అర్చకులకు గౌరవ వేతనం, వైఎస్సార్ బీమా పథకాలు లబ్ధిదారులకు అందజేస్తున్నారు.

ఐకమత్యంతోనే గ్రామాభివృద్ధి



గ్రామంలో రాజకీయాలకు అతీతంగా జగనన్న పథకాల అమలుతో ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో గ్రామస్తులు ఐకమత్యంతో అభివృద్ధిని సాధించగలిగాం. గత ప్రభుత్వాలు చేయలేని అనేక అభివృద్ధి పనులు, పథకాలు సీఎం జగనన్న ప్రభుత్వ హయాంలో చేపట్టి, పూర్తి చేయగలుగుతున్నాం.

– తమనంపూడి వీర్రెడ్డి, సర్పంచ్, జుత్తిగ

నేడు ప్రకృతి విపత్తులపై అవగాహన సదస్సు

మొగల్తూరు: ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మంగళవారం కేపీ పాలెం బీచ్‌లో ఎస్ఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ జి.అనిత కుమారి తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు తీర ప్రాంత గ్రామాల ప్రజలు హాజరు కావాలని ఆమె కోరారు.

ముగిసిన ఆచంటేశ్వరుని తిరునాళ్లు

పెనుగొండ: ఐదు రోజుల పాటు నిర్వహించిన ఆచంటలోని ఆచంటేశ్వరస్వామి తిరునాళ్లు సోమవారంతో ముగిసాయి. ఉత్సవాలు చివరి రోజు కావడంతో ఆచంట పరిసర ప్రాంతాల నుంచి సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉత్సవాలు నిర్వహించిన అన్ని రోజులు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకాలు, పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈఉత్సవాలకు సుమారు 60 వేల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ నెక్కంటి రామలింగేశ్వరరావు, ఈవో రామచంద్రకుమార్ తెలిపారు. రామేశ్వరస్వామి సత్రంలో కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వేడుకగా త్రిశూలోత్సవం

స్వామివారికి సోమవారం త్రిశూలోత్సవం, పల్లకిలో గ్రామోత్సవం వేడుకగా నిర్వహించారు. కళావేదికపై కోరుకొండకు చెందిన శివలీలలు నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పుష్పోత్సవం సందర్భంగా స్వామివారికి అమ్మవార్లకు విశేషంగా అలంకరించారు. మహిళలకు కుంకుమ భరిణెలు పంపిణీ చేశారు. ఉత్సవాల సందర్భంగా పోలీసు సిబ్బందికి, ఆచంట గ్రామ సర్పంచ్ కోట సరోజిని, పంచాయతీ కార్యదర్శి నాగబాబుకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

కవురు శ్రీనివాస్‌కి ఎమ్మెల్సీ కేటాయింపుపై హర్షం



యలమంచిలిలో సీఎం వైఎస్ జగన్, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

పాలకొల్లు అర్బన్: స్థానిక సంస్థల కోటా నుంచి పాలకొల్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీచైర్మన్ కవురు శ్రీనివాస్‌కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో మూడున్నర ఏళ్ల నుంచి కవురు పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి శాసన మండలిలో అవకాశం కల్పించారని పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. 2014లో వీరవాసరం ఎంపీపీగా కవురు గెలుపొందినప్పటి నుంచి టీడీపీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో శ్రీనివాస్ పనితీరును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించారన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరు పెద్దిరాజు, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, పట్టణ, మండలాల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం మైఖేల్‌రాజు, పొత్తూరి బుచ్చిరాజు, కలిదిండి గణపతిరాజు, ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాసరావు, గాదె వెంకన్న, కావలి శ్రీనివాసరావు, నంబూరు శ్రీగంగా పవన్, మామిడి బాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్ బాబు, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు, సచివాలయ కన్వీనర్లు ఎంఎస్ వాసు, పార్శి వెంకటరత్నం పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హర్షం వ్యక్తం చేసిని వారిలో ఉన్నారు.

కవురుకు ఎమ్మెల్సీ కేటాయింపుపై హర్షాతిరేకం

యలమంచిలి: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ ప్రకటించడంపై యలమంచిలి మండల వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యలమంచిలి సెంటర్లో ఎంపీపీ రావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శ్రీనుబాబు సర్పంచ్‌లు పాలంకి శ్రీనివాసరావు, పొన్నమండ నాగరాజు, మేడిది విజయ జ్ఞానమణి ఎంపీటీసీ సభ్యులు దేగల సూర్యప్రభ, ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, సొసైటీ చైర్మన్‌లు చివటపు నాగేశ్వరరావు, గుర్రాల వెంకట్రావు, రావూరి రామకృష్ణ నాయకులు రావూరి వెంకటకోటి మురళీకృష్ణ, ఇలపకుర్తి నరసింహారావు, జవదాల సువర్ణరాజు, మానుకొండ సోమరాజు, బొక్కా సురేష్, నిమ్మకాయల రామకృష్ణ, వినుకొండ చిన్న, తోట రామకృష్ణ, ఓదూరి శ్రీనివాసరావు, కానూరి కృష్ణారావు, కడలి ఏడుకొండలు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి ప్రాధాన్యత



రామన్నపాలెంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అన్నింటా సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యతనిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం పెనుగొండ మండలం రామన్నపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరించారు. 63 శాతంకు పైగా బడుగు బలహీన వర్గాలకు పదవులు కేటాయించారన్నారు. సంక్షేమం అమలు చేయడంతో పాటు, సామాజిక న్యాయం పాటించి అందరి మన్ననలను సీఎం జగన్ పొందుతున్నారన్నారు. దీంతో పాటు రాష్ట్రాభివృద్ధికి అధిక ప్రాముఖ్యతనిస్తున్నారన్నారు. చంద్రబాబు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు సీఎం జగన్‌కు అండగా నిలుస్తున్నారన్నారు. మరింత సంక్షేమాన్ని అందుకోవడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన, సర్పంచ్‌లు యర్రంశెట్టి బుజ్జి, నల్లూరి సత్యనారాయణ, ఏఎంసీ డైరక్టర్లు కుసుమే రాంబాబు, జుత్తిగ బాలయ్య, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, రెడ్డి గణేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు కేశవరపు గణపతి, కోళ్ల గోవిందరావు, మండల కన్వీనర్లు నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి(బాబీ), బాలం సత్తిరాజు, ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు సయ్యపరెడ్డి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పడాల ప్రేమ్‌కుమార్, గంగిరెడ్డి శేఖర్, పెనుమాక గణపతి, పెనుమాక ప్రసాద్, కంకిపాటి పురుషోత్తం, కంకిపాటి కిరణ్ మోరే, పసల సామ్సన్, మానేపల్లి నాగార్జున, దంపనబోయిన బాబూరావు, కడలి శ్రీను, పూర్శిళ్ల శ్రీను, చిటికెన బాబి, బందారు దుర్గా ప్రసాద్, సుంకర నాగబాబు, చిన్నం రామిరెడ్డి, తవిటికి సత్యనారాయణ, మర్రే ప్రసాద్ పాల్గొన్నారు.

ఏకపాత్రాభినయ పోటీల్లో విజేతలకు బహుమతులు



పాలకొల్లులో ఏకపాత్రాభినయ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

పాలకొల్లు అర్బన్: నటీనట సమాఖ్య, పాలకొల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకపాత్రాభినయ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు అధ్యక్షుడు కత్తుల రామమోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ప్రథమ బహుమతి వి.మోహన సుగంధి, ద్వితీయ ఎం.తన్మయి, తృతీయ బహుమతి డి వెంకటనాగభవ్య, కన్సొలేషన్ బహుమతులు యడ్ల స్రవంతి, సీహెచ్ సత్యకృప, ఎం హిమశ్రీ శ్రీవత్స, జి దత్త తేజస్వి, పి సంజయ్, ప్రోత్సాహక బహుమతులు నందిని, వి భాష్య సాయి వరప్రసాద్, ఆర్ రామ ప్రజోన్య తులసి గెలుపొందారన్నారు. విజేతలకు గజల్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే డా. సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి), రాష్ట్ర నాటక పరిషత్తుల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకటరామారావు, పెనుమాక రామమోహన్‌రావు, ఎంఎస్ వాసు, సమాఖ్య కోశాధికారి మేడికొండ రామదాసు, పుత్సల నాగలింగేశ్వరరావు, గంటా ముత్యాలనాయుడు, రావూరి అప్పారావు, కానుకొలను శ్రీనివాస్, మాదిరెడ్డి శ్రీనివాస్, జీఎస్ఎన్ రవి, యర్రంశెట్టి వెంకటరత్నం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. న్యాయమూర్తులుగా చుక్కన శ్రీ, గండేటి వెంకటేశ్వరరావు, ఎం రమణ వ్యవహరించారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు

నరసాపురం రూరల్: విద్యతోనే ఉన్నత శిఖరాలకు వెళ్లడం సాధ్యమవుతుందని పేరెంట్ కమిటీ చైర్మన్ వర్ధనపు తాతరాజు పేర్కొన్నారు. సోమవారం చిట్టవరం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యావ్యాప్తికి రూ.కోట్లు ఖర్చు చేస్తోందని, కార్పొరేట్ విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్ సీపీ సర్కారుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు సామ్యూల్‌జాన్ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్కా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య నీరాజనం

నరసాపురం: పట్టణంలోని కపిలమల్లేశ్వర స్వామి దేవాలయంలో పట్టణానికి చెందిన ఆదిపరాశక్తి నృత్య నికేతనం విద్యార్థులు నృత్య నీరాజనం పేరుతో ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. న్యాట్యా చారిణి వి.అనంతలక్ష్మీదేవి శిష్యులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. దక్షయజ్ఞం, పార్వతీ కళ్యాణం, భగీరథ యత్నం వంటి అంశాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. నరసాపురం డీఎస్పీ కె.రవిమనోహరాచారి,రూరల్ సీఐ సురేష్ బాబు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ విన్నా ప్రకాష్ చేతుల మీదుగా చిన్నారి కళాకారులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మీదేవిని సత్కరించారు.

శెట్టిబలిజలకు సముచిత స్థానం

పెనుగొండ: ఎమ్మెల్సీల కేటాయింపులో శెట్టి బలిజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని ములపర్రు సొసైటీ ఛైర్‌పర్సన్ యాండ్ర మంగాదేవి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ శెట్టిబలిజ సంఘ నాయకులు కుడుపూడి సూర్యనారాయణ, కవ్వురు శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ పదవి కేటాయించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి

నరసాపురం: చట్టం దృష్టిలో అందరూ సమానమేనని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి వివరించారు. సోమవారం సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలో అరుంధతిపేట మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. చట్టపరంగా ఎటువంటి వివక్షత, తాతమ్యం లేకుండా ప్రజలందరికీ సమ న్యాయం అందే విధంగా, ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారని చెప్పారు. నరసాపురం తహసీల్దార్ ఎస్ఎం ఫాజిల్ మాట్లాడుతూ పథకాలు అమలులో వివక్షను గుర్తిస్తే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, కె.పద్మజ, కె.శిరీష, స్థానిక వార్డు కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసాపురం వారు నాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ అంబే ముక్తేశ్వరరావు తండ్రి సత్యనారాయణ మార్టుగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను.తదుపరి వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం. 1942/2022/, 5303/2022 ఆర్.యస్.నం.172/1 మరియు 132/4ఎ-2బి.133/4బి ,133/5, 133/8 లలో 1282.6 చ.గ. (26 సెంట్లు), 23 సెంట్లు కుమ్మరిపురుగుపాలెంకు స్థలమునకు హద్దులు ఐటెం.నం.1ఎ: తూర్పు : సుంకర నాగేశ్వరరావు గారి స్థలం, పడమర: దొంగ గోపాలం స్థలం, ఉత్తరం : సుంకర సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ స్థలం, దక్షిణం: అంబే ముక్తేశ్వరరావు , సుంకర కుటుంబసభ్యుల స్థలాలు 1బి: తూర్పు: అంబే ముక్తేశ్వరరావు స్థలం, పడమర : దొంగ గోపాలం భూమి, ఉత్తరం : ఒకటవ ప్రతి స్థలం, దక్షిణం : రోడ్డు. ఐటం నం.2ఎ : గుమ్మళ్ళ నీల స్థలం, పడమర వలవల శేషారావు స్థలం, ఉత్తరం : కందులపాటి నాగేశ్వరరావు వగైరాల స్థలాలు, దక్షిణం: కవితంపూడి కృష్ణమూర్తి వగైరాల స్థలాలు,2బి తూర్పు : మూడవ ఐటం, పడమర: వలవల శేషారావు స్థలం, ఉత్తరం : గంధం బలకృష్ణ స్థలం, దక్షిణం :వలవల శేషారావు స్థలం ,2సి: తూర్పు : వలవల వెంకటేశ్వరరావు స్థలం,పడమర: మూడవ ఐటం, ఉత్తరం:గంధం బలకృష్ణ స్థలం, దక్షిణం :నాల్గవ ఐటం, 2డి: తూర్పు: వలవల వెంకటేశ్వరరావు స్థలం, పడమర :వలవల శేషారావు స్థలం, ఉత్తరం : అంబే ముక్తేశ్వరరావు స్థలం, దక్షిణం: పుంత దారి

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.బి.ఎల్.
అడ్వకేటు,పాలకొల్లు,
సెల్ : 9490433732

కల్యాణమస్తు పథకంలో నిబంధనలు సడలించాలి



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న నరసాపురం సబ్‌కలెక్టర్ సూర్యతేజ

నరసాపురం: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కల్యాణమస్తు పథకంలో ఎస్టీ యువతీ, యువకులకు 10వ తరగతి ఉత్తీర్ణత నిబంధనలో సడలింపు ఇవ్వాలని సీపీఎం అనుబంధ ఏపీ మైదాన ప్రాంత గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజకు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణమస్తు పథకం మంచి కార్యక్రమమని చెప్పారు. ఎస్టీలకు 10వ తరగతి ఉత్తీర్ణత నిబంధనలో సడలింపు ఇవ్వాలని చెప్పారు. స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు, విజ్ఞప్తులపై అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని నరసాపురం సబ్‌కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు మొత్తం 23 ఫిర్యాదులు అందించినట్లు ఆయన చెప్పారు. హౌసింగ్, భూతగాదాలు తదితర అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులు, వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్పెంటర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



మొగల్తూరులో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

మొగల్తూరు: నూతనంగా ఎంపికైన సభ్యులు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్పెంటర్ల సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షుడు గుగ్గిలపు శ్రీనివాస్ కోరారు. సోమవారం స్థానిక ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కార్పెంటర్ల సంఘ అధ్యక్షుడుగా చింతోజ్ పాండు రంగాచారి, ప్రధాన కార్యదర్శిగా వరదా వీరబాబు, కోశాధికారిగా కొల్లా రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్కోజు వెంకట సుబ్రహ్మణ్యం, పరకాల సూర్యచంద్రరావు, కొత్తల శివ, మేడూరి శ్రీనివాస్, తుపాకుల ఆచారీ పాల్గొన్నారు. ఈసందర్భంగా 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి సభ్యులకు అందించారు.

రైతులంతా ఈ-కేవైసీ చేయించుకోవాలి

యలమంచిలి: వరి సాగుచేసిన రైతులంతా సంబంధిత గ్రామానికి చెందిన రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి చిండులూరి దేవి సోమవారం కోరారు. మండలం పరిధిలో దాళ్వాలో 5,811 ఎకరాల్లో వరి సాగు చేశారన్నారు. ఇంత వరకు 93 శాతం మంది రైతులు మాత్రమే ఈ-కేవైసీ చేయించుకున్నట్లు ఆమె వివరించారు. ఈ-కేవైసీ చేయిస్తే ధాన్యం విక్రయానికి, పంట నష్టపరిహారం పొందేందుకు ఆటంకం ఉండన్నారు.

ఆక్యుపంక్చర్ వైద్యంతో రోగాలు నయం

నరసాపురం రూరల్: మందుల వినియోగం పెరగడం వల్ల రోగులు వారికి సంక్రమించిన రోగంతో పాటు భవిష్యత్తులో ఇతర రోగాల బారినపడే ప్రమాదం ఉందని పలువురు వైద్యులు హెచ్చరిస్తున్న విషయాన్ని గమనించాలని కొవ్వలి ఫౌండేషన్ ట్రస్టు కార్యదర్శి కొండా శ్రీధర్ అన్నారు. నరసాపురం మండలంలోని గొంది గ్రామంలో సోమవారం నిర్వహించిన ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ మద్దాల శ్రీకృష్ణ ఆంజనేయులు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆక్యుపంక్చర్ వైద్యులు అన్నపూర్ణ, అలేఖ్య, అనిత, హరిణి, రామారావు, భవాని కుమార్ సుబ్రహ్మణ్యం, హారిక తదితరులు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జయలక్ష్మి, గ్రామస్తులు పెదపాటి శాంతరాజు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

పాలకొల్లు సెంట్రల్: వర్గ భేదం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరికీ సమ న్యాయం కలిగించడమే సామాజిక న్యాయం ముఖ్య లక్షణమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి సుబ్బారావు తెలిపారు. సోమవారం స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాలకు, కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాపాక ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సునీల్, కళాశాల పీవో నోబుల్ రాజ్, జ్యోత్స్నరాణి, అమిత సంధ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.